నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నాగర్‌కర్నూల్

సోమవారం 2 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 2, 2023
NAGARKURNOOL
పేజీలు : 12
PAGES

- కాంగ్రెస్‌కు తప్పిపోయి ఓటేస్తే గోస తప్పదు
- సీట్లను అమ్ము కున్నట్లు వాళ్లు రాష్ట్రాన్ని అమ్ము కుంటారు
- కాంగ్రెస్ వస్తే రైతుబంధు, రైతుబీమా ఉంటుందా..?

కల్వకుర్తిలో వంద పడకల దవాఖాన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న మంత్రి హరీశ్‌రావు, ఎంపీ రాములు, ఎమ్మెల్యే జైపాల్



## అందరూ మెచ్చేలా పనిచేస్తా.. 8



పాలమూరులో గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో తల్లిదండ్రులను గుర్తు చేసుకొని కన్నీళ్లు పెట్టుకున్న మంత్రి
- బీఆర్‌ఎస్‌లోకి పలువురు

## ప్రభుత్వానికి ఆశీస్సులు ఉండాలి 8



హైదరాబాద్‌లో ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

- కృష్ణా జలాల మాదిరి.. ప్రగతి పరుగులు
- ప్రజాసంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి
- వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి
- హైదరాబాద్‌లో వనపర్తివాసుల ఆత్మీయ సమ్మేళనం

## మాయని గాయం IV

- స్వరాష్ట్రంలో పూర్తయిన వంతెన పనులు
- ప్రయాణికులకు తీరిన ఏటి కష్టాలు
- పద్నాలుగేండ్ల కిందట నది ఉధృతికి దెబ్బతిన్న నాగల్‌దిన్నె బ్రిడ్జి



అమిస్తాపూర్ వద్ద బీజేపీ సభలో జనం లేక ఖాళీగా కనిపిస్తున్న కుర్చీలు

పాలమూరులో ప్రధాని మోదీ పర్యటన ఆంక్షల మధ్య సాగింది. అమిస్తాపూర్ వద్ద సభా వేదికగా రూ. 13,500 కోట్ల పనులకు శంకు స్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసినా ఉమ్మడి జిల్లాకు మాత్రం మొండిచేయి చూపారని ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. పాలమూరుకు జాతీయ హోదా మాటే ఎత్తలేదని ఉసూరుమన్నారు. సభకు జనాదరణ కరువై చాలా వరకు ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చాయి.

# మ్యానిఫెస్టోతో దిమ్మ తిరగాలె..

దేశం కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటుంది



- గిరిజన యూనివర్సిటీ విభజన చట్టంలోనిదే..
- పార్లమెంట్‌లో తొమ్మిదేండ్ల కిందటే చట్టం
- ప్రధాని మోదీ.. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ గురించి చెప్పాలి
- 'పాలమూరు'ను ఐదేళ్లలో పూర్తి చేస్తానని మాట తప్పారు
- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

4 & 5

'బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాలకు దిమ్మ తిరగాలె.. నేతల మైండ్ బ్లాంకైపోయేలా రూపొంది స్తున్నాం.. రైతులు, ప్రజలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటున్నాం.. కేసీఆర్ అంటే మాట తప్పరు.. మడమ తిప్పని వారు.. బీజేపీ లేచేది లేదు, కాంగ్రెస్ గెలిచేది లేదన్నారు. కేసీఆరే తెలంగాణకు శ్రీరామరక్ష.. ఆయన సారథ్యంలో తెలంగాణ అభివృద్ధిలో బ్రహ్మాండంగా అడుగులు వేస్తున్నాం'.. అని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆదివారం కల్వకుర్తిలో రూ.17.5 కోట్లతో వంద పడకల దవాఖాన నిర్మాణానికి భూమిపూజ, రూ.45 కోట్లతో మిషన్ భగీరథ, రూ.10 కోట్లతో నిర్మాణం పూర్తయిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్, సెగ్రిగేషన్ షెడ్‌ను ఎంపీ రాములు, విప్ గువ్వల, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన యూనివర్సిటీ విభజన చట్టంలోనిదే అని, పార్లమెంట్‌లో తొమ్మిదేండ్ల కిందటే చట్టం చేసినట్లు చెప్పారు. మోదీ మాట్లాడితే బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ గురించి మాత్రమే ఉండాలని హితవు పలికారు. కాంగ్రెస్‌లో పోటీ చేసేందుకు మనుషులు లేరని, బీఆర్‌ఎస్ పక్కన పెట్టినోళ్లకు సీట్లు కేటాయిస్తున్నారని ఎద్దేవా చేశారు.

– నాగర్‌కర్నూల్, అక్టోబర్ 1 (నమస్తే తెలంగాణ)

మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు, సభకు హాజరైన ప్రజలు, నాయకులు

